పత్రికాప్రకటన కాకినాడ, జూన్ 19, 2018.

# కౌలు రైతులందరికి రుణాలు ఇప్పించండి

# గిరిజన రైతులకు కూడా పంట రుణాల్లో తగిన ప్రాతినిధ్యం ఉండాలి.

-జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

జిల్లాలో కౌలు రైతులందరికి పంట రుణాలు ఇప్పించడానికి వ్యవసాయ, రెవిన్యూ శాఖలు కృషి చేయాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా ఆదేశించారు. మంగళవారం నాడు కాకినాడ కలక్టరేటులో ప్రాధమిక రంగంలోని వ్యవసాయ అనుబంధ శాఖల ప్రగతిని కలక్టరు సమీక్షిస్తూ జిల్లాలో 2.50 లక్షల మంది కౌలు రైతులున్నారని, వీరందరికి పంట రుణాలు అందించే చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో కౌలు రైతులకు 1.14 లక్షలు మందికి ఎల్ఇసి(రుణ అర్హత పత్రాలు) జారీ చేయడం జరిగిందని, ఈ పత్రాలను కౌలు రైతులందరికి అందజేసి వారికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 27 వేల మంది కౌలు రైతులకు 81 కోట్ల మేర రుణాలు అందించారని, అదే విధంగా సిఓసి (సర్టిఫికేట్ ఆఫ్ క్రెడిట్) 67 వేల మందికి ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి కుడా పంట రుణాలు అందించాలని కలక్టరు ఆదేశించారు. జిల్లాలోని కాట్రేనికోన, మండపేట మండలాల్లో కౌలు రైతులకు పంట రుణాలు అందించడంలో వెనుకబడివున్నారని, ఇటువంటి మండలాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలక్టరు ఆదేశించారు. రైతులకు పంట రుణాలు అందించడంలో గ్రామాన్ని, మండలాన్ని యూనిట్గా తీసుకోవాలని, అదే విధంగా ఎక్కడైతే ఎక్కువ మంది కౌలు రైతులున్నారో ఆ మండలంలో రుణ పరపతి ఎక్కువగా ఉండాలన్నారు. జిల్లాలోని ఏజెన్సీ 11 మండలాలలోని రైతులకు పంట రుణాలు అందించడంతో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్కు పంట రుణాల ప్రగతిపై కలక్టరు సమీక్షిస్తూ 92 వేల 216 మంది రైతులకు 1542 కోట్లు రుణంగా అందజేసారని, అదే విధంగా 16,809 రైతులకు టరమ్ లోన్స్గా 432 కోట్లు అందజేసారని, ఈ రుణాల లక్ష్య సాధనకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్కు ఏరువాక కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీన నిర్వహించాలని, ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని కలక్టర్ సూచించారు. పశుసంవర్ధక శాఖ పనులపై జరిగిన సమీక్షలో కలక్టరు మాట్లాడుతూ పశువుల్లో ఏలిక పాముల నిర్మూలన, కృత్రిమగర్భోత్పత్తి ప్రోత్సహించాలన్నారు. ప్రతి మండలంలో గోకులంలు ఏర్పాటుకు ఆయా గ్రామాల్లో 25 సెంట్ల స్థలాన్ని గుర్తించాలన్నారు. షెడ్యూల్డ్ కులాల కాంపోనెంట్ క్రింద ఎస్సిలను షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ క్రింద గిరిజనులను మత్స్య శాఖ యూనిట్ల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మత్స్యకారుల జీవన విధానాన్ని పెంపొందించడానికి అమలాపురం కోస్తా ప్రాంతం, రాజమహేంద్రవరంలలో మత్స్య యూనిట్ల ఏర్పాటు చేయాలన్నారు. మైక్రో ఇరిగేషన్ ప్రోజెక్ట్ లను మెట్ట ప్రాంతంలో ప్రోత్సహించాలని , జిల్లాలో మల్బరీ యూనిట్లను కూడా ప్రోత్సహించాలని కలక్టరు సూచించారు. జిల్లాకు మంజూరైన రైతు బజార్ల నిర్మాణం వేగవంతం చేయాలని కలక్టర్ సూచించారు. అనంతరం డిఆర్డిఏ, సర్వశిక్షాభియాన్ శాఖల ప్రగతి కలక్టరు సమక్షించారు. డిఆర్డిఏ ద్వారా పండ్ల తోటల పెంపకాన్ని జూలై నెలలో చేపట్టనున్నట్లు మొక్కల పెంపకానికి గోతులు తవ్వి సిద్ధంగా వుంచాలన్నారు. ఈ ప్రక్రియ ఈ వారంలో పూర్తి కావాలన్నారు.

సర్వశిక్షాభియాన్ ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బడి బయట ఉన్న విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించడం , పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కలక్టరు సూచించారు. అదే విధంగా ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు పంపిణీ వేగవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ సాయికాంత్ వర్మ, డిఆర్ఓ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణారావు, వ్యవసాయ శాఖ జేడి కెఎస్వి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడి కె.శివాజీ, మత్స్యశాఖ జేడి జయరావు, మైక్రొఇరిగేషన్ పిడి ఎస్.రామ్మోహన్, డిఆర్డిఏ పిడి ఎస్.మల్లిబాబు, డిఇఓ ఎస్.అబ్రహం, ఎస్ఎస్ఏ పిఓ ఎం.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )